కాల సంగ్రహము

నమః పరమ ఋషిభ్యః   నం ౮

కాల సంగ్రహము

——(౧)——

ములు గలిగించుట కీశ్వరునిచేతం గల్పింపం బడిన యఖిల వ్యవహారములు వ్యవహారగోచరములగు వస్తువుల వివేకము బట్టి నడుచుచున్నవి. ఒక్క వస్తువు మఱియొక్క వస్తువు కంటెను వేఱుగా నెఱుంగుటయు నొక్క వస్తువులోని యవయవములను వేఱు వేఱుగా నెఱుంగుటయు వివేకము. అందు స్వరూప భేదము గలవాని వేఱుగా నెఱుంగుట సులభము. ఉ- నిప్పును నీరును వేఱుగా నెఱుంగుట వేడిమి చల్లదనము మొదలగు స్వభావముం బట్టియె సులభముగ నున్నది. చిత్రవస్త్రములో విభాగములను రూపభేదములను వేఱుగా నెఱుంగ వచ్చును.

స్వభావ భేదము గానరాని వానిను పాధులం బట్టియె వేఱుగా నెఱుంగ వచ్చును. ఉపాధులు దేశముం గాలమునని రెండు. ఇచ్చోటచ్చోటు ఇక్కడనక్కడనని యిట్లు వ్యవహరింపం జేసినది దేశము ఇప్పుడప్పుడని యిట్లు వ్యవహరింపం జేసినది కాలము ఉ- ఒక్క విధములయిన రెండు కుండలు వేఱుగా నెఱుంగుచో నీ వక్కడనున్నది యూ వక్కడనున్న

ఖండ యనియు. నిన్నటిఖండ నేటిఖండయనియు నిట్లు చెప్పవలసి యుండును. ఇట్టియొక్క వస్త్రములో నొక్కవిధములైన నూల్లను వేఱుసేయుచో నీపొక్కనూ లాపొక్కనూ లిప్పటి నూలప్పటి నూలని యిట్లు గదా తెలుపవలయును.

ఒక్క ప్రదేశమున నున్న వస్తువులను గాలభేదంబున నొక్క కాలమున నున్న వస్తువులను బ్రదేశభేదంబునను వేఱుగాఁ జెప్పవచ్చును.

దేశకాలంబులు రెండును పడుగు పేకలవలె నొక్కదాని నొక్కటి పరిచ్ఛేదింపుచుండును. పడుగు నూలు పొడుగున నొక్కటియు పేకనూలు వెడల్పున నట్లు. ఇట్లున్న నొక్కదాని నొక్కటి యుపాధులుగా విభజించుట సర్వసాధారణముగా నున్నది.

ఇట్లు సకల వ్యవహారంబులకు నావశ్యకంబైన కాలము మహాకాలంబును ఖండకాలంబునని రెండు విధంబులనుండును.

మహాకాలమనఁగా సర్వతో వ్యాప్తమైయఖండమై యుండునది.

ఖండకాలంబనునది దానిం బరిచ్ఛేదించుటకు సాధనమగునది.

మహాకాలమొక్కటియే నిత్యము. ఖండకాలము లనేకము లనిత్యములు.

వ్యవహారగమునకు నుండు కాలంబులే కదా యీవశ్యకములు- ఇట్టిమహాకాలంబునకు బనియేమున్నను- అవధరింపవలయును- ఇప్పుడేదియున్నది- అప్పుడేదియున్నది- అనియిట్టి వ్యవహారంబులనిప్పుడున నిత్యకాలంబు నందనియున్నప్పుడును నిత్యకాలంబునందనియున్నదియు - సూర్యుండుదయము మొదలుగ వచ్చుసగం నాకాశప్రదేశభాగంబులంగానవచ్చుటకు హేతువులగు చలనంబులం గుఱుతు సేసికొని యిప్పుడిప్పుడని చెప్పుట సర్వసులభముగానున్నది. అట్టి చలనంబులె ఖండకాలములన బడియున్నవి అప్పుడు వచ్చితినన్నచో నా చలనంబున వచ్చితినని యర్థమగుచున్నది. ఆ చలనంబు బహుదూరమగు నాకాశ భాగంబున నున్నది దానిచ్చటనున్నవాడు ఆ చలనముతోడ నకేమి సంబంధమున్నది- కాబట్టి ఆ చలనమునకుం దవకును సంబంధంబు గలిగించు నఖండవస్తు వొక్కటియున్నదనుట యావశ్యకము అప్పుడు వచ్చితినన్నచో నా చలనమునకు నాధారంబయిన కాలంబున వచ్చితిననుట సరిగానుండును అట్టి కాలంబె మహాకాలంబన బడియున్నది - ఇట్టిదెప్పుడు గలిగియున్న నిత్యపదార్థుల చేత దాని యంశంబులు స్థాపింపవచ్చును.

ఆమ్మహాకాలంబిట్టిదని యనిత్యము నిత్య

ప్రకరణంబనియును మతభేదంబులు గలవు- వ్యక్తమైన సని
ర్వచనంబును కాలశబ్దంబునకు వాచ్యంబగును- కా
లము కాలగా బుద్ధినది యును యథోక్తమగుం బుద్ధి
యొక్క సంహారించుట- కాబట్టి కాలము నైమిత్తి
కంబుగను సర్వదుండు కాలంబనంబడును- కావున
నే నాశ్వతిక్యం అనుక్తతాక్యతరశ్రుతిలో-జ్ఞ కాల
కాలః అని చెప్పంబడియె.

శ్లో॥ అనాది నిధనః కాలః కాలో రుద్రస్సనాతనః। సర్వగత్వాత్స్వతంత్రత్వాత్సర్వాత్మత్వాన్మహేశ్వరః- అని కూర్మపురాణ వచనము. అనాది నిధనః కాలో రుద్రస్సంకర్షణస్స్మృతః- అని విష్ణుధర్మోత్తర వచనము.

ఇట్టి ఈశ్వరుండను కాలంబొకట్టే యైన కాలము మూర్తంబు నమూర్తంబునని రెండు విధములనును- స్థూల కాలము మూర్తమనంబడును- సూక్ష్మ కాలం బమూర్తమనంబడును- ప్రాణాది కాలములు స్థూలములనంబడును త్రుట్యాది కాలము సూక్ష్మమనంబడును- శ్లో॥ భూతానామన్తకృత్కాలః కాలోన్యః కలనాత్మకః। స ద్విధా స్థూలసూక్ష్మత్వాన్మూర్తశ్చామూర్త ఉచ్యతే। ప్రాణాదిః కథితో మూర్తః త్రుట్యాద్యోమూర్తసంజ్ఞకః॥ అని సూర్యసిద్ధాంత వచనము.

[illegible] రాశులు [illegible] నాకుచో [illegible] ఒక [illegible] త్రుటియనబడు [illegible] ప్రాణములు సూక్ష్మచో [illegible] యగుచో [illegible] ముప్పదియైనచో [illegible] బడును [illegible] ప్పాటు కాలము - నిమేషమంబాలిగ [illegible] గుర్వక్షరోచ్చారణ కాలము - పదిగుర్వక్షరోచ్చారణ కాలములు ప్రాణము [illegible] గుర్వక్షరస్య చ। తథా గుర్వక్షరాణాంతు దశభిః ప్రాణ ఉచ్యతే॥ అని సిద్ధాన్త వచనము

పదునెనిమిది నిమేషములు కాష్ఠ - ముప్పది కాష్ఠలు కల - ముప్పది కలలు ఘటిక - అదియె నాడియనియు గడియయనియు జెప్పంబడును - రెండు గడియలు ముహూర్తము - అదియె క్షణమందురు - ముప్పది ముహూర్తములు నాక్షత్రదినము ఒక్క నక్షత్రము [illegible] చోటనుండి [illegible] ముందటిచోటు చేరుటకు పట్టు కాలము నాక్షత్రదినము.

[illegible] భాగ [illegible] కలా [illegible] ఘటి

కాంక్షిణ న్యాన్యాన్ప జీద్విగుణంతై ఘగస్త్ర ర్ధిక(కా అని
సిద్ధాన్త శిరోమణియందు చెప్పబడెను.

ముప్పదికలలు ముహూర్తంబగు మనుష్యదిన
గాన వచ్చుచున్నది- త్రింశత్కలా ముహూర్తస్స్యాద
హోరాత్రంతు తావతః॥ మను ౧అ- ౬౪-శ్లో.

ముప్పదికలలు క్షణము- పండ్రెండుక్షణము
లు ముహూర్తమని యమరకోశమునం గానవచ్చుచు
న్నది- తాస్తు త్రింశత్ క్షణస్తేతు ముహూర్తో ద్వాదశా
స్త్రియాః॥ అమర- కాలవర్గము.

ఆఱుప్రాణములు విఘటిక- అదియె పలమని
యును వినాడియనియుం జెప్పంబడును- అఱువది వి ఘ
టికలు ఘటిక- అఱువది ఘటికలు నాక్షత్రదినము-
అదియె నక్షత్రసావనదినమందురు- శ్లో॥ షడ్భిః ప్రాణైర్వి
నాడీస్యాత్తత్షష్ట్యా నాడికా స్మృతా। నాడీషష్ట్యాతు నా
క్షత్రమహోరాత్రం ప్రకీర్తితమ్॥ సూర్యసిద్ధాన్త ౧అ.

సూర్యోదయము మొదలుకొని సూర్యోదయ
యమువరకు నగు కాలము సావనదినము.

నక్షత్రదినములు ముప్పదియగు మాసచో నాక్ష
త్రమాసము- సావనదినములు ముప్పదియగు మాసచో
సావనమాసము- సూర్యచంద్రులొక్కదిక్కున నను
సూత్రగతులయిన కాలము గావాస్యయనంబడు నది
యె యమవసయని దర్శమనియుం జెప్పుదురు ఎవ

చితిక్కుల సమసూత్రగతుండగు కాలము పౌర్ణమాసి
యనంబడు నదియె పూర్ణిమయనియుం బున్నమ
నియుం జెప్పంబడు నందగా నామావాస్యం జంద్రుండు గాన
రాఁడు- పౌర్ణమాసిని సంపూర్ణమండలుండై కా
నంబడు- అమావాస్యనుండి వృద్ధితరగతులు పదియే
ను- పౌర్ణమాసినుండి క్షయనుతరగతులు పదియేను-
జనితిథులనంబడు- అవి ప్రథమా ద్వితీయాది సంజ్ఞల
గును- ప్రథమ ప్రతిపత్తనియుం జెప్పంబడును- పౌ
ర్ణమాస్యంత తిథులు శుక్లపక్షమనంబడు- నమావా
స్యాంత తిథులు కృష్ణపక్షమనంబడు నదియె బహుళ
పక్షము- ఈరెండు పక్షములుం గూడినం జాంద్రమా
సము- అదిపితృదేవతలకు దినంబగును- శుక్లప్రతిప
దాదిదర్శాంతము ముఖ్యచాంద్రమాసము- కొన్నిచో
ట్లం గృష్ణప్రతిపదాది పౌర్ణమాస్యంతము చాంద్ర
మాసమని వ్యవహారము గలదు అదిగౌణచాంద్రమాసం
బగును- దేవకార్యంబులు సేయుటకు శుక్లపక్షంబు
శ్రేష్ఠము- పితృకార్యంబులకు బహుళపక్షము.

సూర్యుండు మేషాదిరాశులతో నొక్కొక్క
దానితో నొక్కదిక్కున సమసూత్రస్థుండై యుండు
కాలము సౌరమాసమనంబడును- రాశిస్వరూపము
జ్యోతిశ్శాస్త్రగ్రంథము నం దెల్పంబడును- మాసప్రవేశ
కాలంబులు సంక్రాంతులనియు సంక్రమణంబులని

యయనగ్రహం.

ఇట్లుగాన క్షేపంబున నాక్షత్ర సావన చాంద్ర సౌరంబులని మానములు నాల్గితెరలు శ్లో॥ నాడీషష్ట్యాతు నాక్షత్ర మహోరాత్రం ప్రకీర్త్యతే। తత్త్రింశతా భవేన్మాసస్సావనోర్కోదయైస్తథా। ఐన్దవస్తిథిభిస్తద్వత్సంక్రాన్త్యా సౌర ఉచ్యతే॥ అని సూర్యసిద్ధాంతము ౧ అ.

మాసమైతె నెలయనబడును.

చాంద్రమాసంబులు చంద్రుడున్ను మరుసనె- చైత్ర వైశాఖ జ్యేష్ఠాషాఢ శ్రావణ భాద్రపదాశ్వయుజ కార్తీక మార్గశిర పౌష మాఘ ఫాల్గునములు అనంబడును- ఏ మాసంబున మేషసంక్రాంతియగునో యది చైత్రము- ఇట్లు వృషభసంక్రాంత్యాదులంబట్టి వైశాఖాదులు నైయుండునది- ఒక్కొక్క మాసంబున సంక్రాంతి లేకుండుటయుంగలదు- అది కొంచెము తక్కువగా ముప్పదిమూడేసి మాసములకు వచ్చుచుండును- అట్టి మాసంబధికమాసంబనంబడును- బహుకాలమునకొక్క మాటు రెండు సంక్రాంతులు గలుగు మాసము వచ్చును- అట్టి క్షయమాసంబండ్రు- అది వచ్చినప్పుడు దానికిసమీపముగా ముందువెనుకల రెండధికమాసములు సంభవించును- అధికమాసక్షయమాసంబులురెండును మలమాసంబులండ్రు- అందు [illegible]

[illegible] సంక్రాంతులుండవు.

అధికమాసంబు వచ్చినప్పుడదియు నుత్తరమాసంబుంగూడి యొక్క మాసమనంబడును.

చాంద్రమాసంబులేని, సౌరమాసంబులేని రెండేసి మాసంబులొక్కొక్క ఋతువనంబడు- వసంత గ్రీష్మవర్షాశరద్ధేమంత శిశిరంబులాఱు ఋతువులు- చైత్రాది చాంద్రమాసంబు రెండేసివరుసగా వసంతాదులగును- మీనమేషమాసంబులొండె మేషవృషభమాసంబులొండె వసంతము- ఈ క్రమంబునం దక్కిన ఋతువులనూహించునది.

ఈ సౌరమాసంబులొక్కొక్క యయనంబగు- నందు మకరాది మాసము లాఱు నుత్తరాయణంబు కర్కటకాది మాసంబులాఱును దక్షిణాయనంబు- శుభకర్మంబుల నుత్తరాయణంబునందె చేయుట ప్రశస్తము.

పండ్రెండు మాసములొక్క సంవత్సరము- అది దేవతలకొక్క దినము- అందు ఉత్తరాయణము పగలు- దక్షిణాయనము రాత్రి- అసురలకిది విపరీతము.

సంవత్సరము సౌర సావన చాంద్ర నాక్షత్ర బార్హస్పత్య భేదంబున నైదు విధంబులగును- సౌరాది మాసంబులంబట్టి సౌరాది సంవత్సరంబులేర్పడును- బృహస్పతి యొక్కొక్క రాశి [illegible]

దీని మధ్యమకాల మొక్క్యక్య- బార్హస్పత్యసంవ
త్సరంబగును.

అంతట వ్యవహారంబునందాంధ్ర సంవత్సరం
బగుచున్న సౌర-సావన-చాంద్రోత్తర రీతంబున బార్హస్పత్య
సంవత్సర వ్యవహారము గలదు- చైత్రశుక్ల ప్రతిపత్తి
థి చాంద్ర సంవత్సరాది- మాఘమాసమున బార్హస్ప
త్య సంవత్సరాది-చాంద్రసంవత్సరంబులు వరుసగా
అఱువది తిరుగుచుండును - ప్రభవము- విభవము-
శుక్లము- ప్రమోదము- ప్రజోత్పత్తి- ఆంగీరసము-
శ్రీముఖము - భావము- యువ- ధాత- ఈశ్వరము-
బహుధాన్యము- ప్రమాది- విక్రమము- వృషము- చి
త్రభానువు- స్వభానువు- తారణము - పార్థివము-
వ్యయము-సర్వజిత్తు- సర్వధారి- విరోధి-వికృతి-ఖర
ము- నందనము-విజయము-జయము-మన్మథము- దు
ర్ముఖము- హేమలంబి విలంబి- వికారి- శార్వరి- ప్ల
వము - శుభకృత్తు శోభకృత్తు- క్రోధి- విశ్వావసువు-
పరాభవము - ప్లవంగము - కీలకము- సౌమ్యము-
సాధారణము - విరోధకృత్తు- పరీధావి- ప్రమాధి-
ఆనందము- రాక్షసము- నలము - పింగళము కాల
యుక్తి - సిద్ధార్థము- రౌద్రము- దుర్మతి- దుందుభి-
రుధిరోద్గారి - రక్తాక్షము - క్రోధనము - క్షయము-
అను యీయఱువది సంవత్సరములకుం బేళ్లు.

సంవత్సరంబు - వత్సరంబు - అబ్దంబు - హాయనము - వర్షము - ఏఁడు - ఏఁడాది. అనునివి సంవత్సర పర్యాయంబులు -

మున్నూట నరువది సౌరసంవత్సరములు దేవతా మానంబున నొక్క సంవత్సరంబగు - నదియె దివ్య సంవత్సరంబగును. అట్టి దివ్యసంవత్సరంబులు - నాలుగు వేలు కృతయుగము - దానికి మున్ను నన్నూరు సంవత్సరములు కృతయుగ సంధ్య - కృతయుగము పిమ్మట నన్నూరు సంవత్సరములు దానిసంధ్యాంశ మనంబడును - మూడు వేలు దివ్య సంవత్సరములు త్రేతాయుగము. దానికి మున్ను మున్నూరు సంధ్య దాని పిదప మున్నూరు - దాని సంధ్యాంశము - రెండు వేలు దివ్యసంవత్సరములు ద్వాపరము - దానికి మున్ను ఇన్నూరు సంధ్య - పిదప నిన్నూరు సంధ్యాంశము వేయు దివ్యసంవత్సరములు కలియుగము - దానికి మున్ను నూరు సంధ్య - పిదప నూరు సంధ్యాంశము - ఇట్లు పండ్రెండు వేల దివ్యసంవత్సరములు చతుర్యుగమనంబడును - అది నలుబది మూడు లక్షల యిరువది వేలు సౌరసంవత్సరంబులగును - అదియె మహాయుగము - అట్టి మహాయుగములు వేయు బ్రహ్మకుం బగలు అదియొక్క కల్పమనంబడును - రాత్రియు నంతియ - అదియు నొక్క కల్పం

ధర్మవ్యవస్థలు నేర్పఱచుచుండెడు మహర్షు
లు పుణ్యపురుషులు చేసిన ధర్మవ్యవస్థలు మెల్లగా నడుచు
చుండ కృతయుగాది ధర్మమునకు నాల్గుపాదంబులు
కల్పించి యుక్త్రేత పాదంబె క్షీణమగు కాలము
కృతత్రేతయుగంబని పేరుపెట్టి నాల్గుయుగంబులనిరి.

ఆ వెనుక బుట్టిన గ్రంథకారులవియు నవియు
నేకకంఠంబు సేయుటకు జ్యోతిషికకల్పిత మహాయు
గంబునకు నాల్గుఖండంబులు సేసి ధర్మవ్యవస్థాపక
మహర్షికల్పిత యుగచతుష్టయంబునందు సరిచే
ర్పిరటుపైనారలె గ్రంథంబులయందు నట్లువ్యవహరిం
చుచున్నారు- వాస్తవంబైయున్నను ధర్మంబు నిలు
చుటకును క్షీణించుటకును రాజ్యపద్ధతియే ప్రధా
నంబు- రాజ్యపద్ధతినియతముగా నుండుటచే-
నకు సత్యము కృతయుగమని చెప్పిన పూర్వగ్రంథకర్తయు
గంబునను దేశరాజ్యాదులయందు ధర్మంబు ముక్కాలి
యు బహుళముగ నెన్నిక పురాణంబులంగానవచ్చుచు
న్నవి- కలియుగకాలంబునం దొకకలిబాధగలిగెనని చె
ప్పంబడినవి- తొల్లింటి కాలములయందు ప్రవచనంబులు పె
క్కులై యుండె- వర్తమానయుగంబు ననానాటికి ధర్మం
బు రక్షణంబగుటకు బదులుగా ధర్మనాశ పరాయ
ణంబులగు క్రిందటిదుష్టరాజ్యంబులు తమికి చాటుయు
కారివారి ధర్మంబులు యుక్తంబుగా సాగక కొ

నటకుండగిన యవకాశంబిచ్చుచున్న దయోగ్యాంగుం డొరలనంబు గలుగుటయుంజూడ మున్ను చెప్పిన ధర్మపాదవ్యవస్థ ప్రతిలోమంబయినట్లు తెల్లమగుచున్నది.

ఇట్టి యనుభవ బలంబునకు సరిగానున్న వాస్తవ యుగవ్యవస్థయు మనుస్మృతి నవమాధ్యాయమునం జెప్పంబడినది. ఎట్లన్నను- శ్లో॥ కృతం త్రేతాయుగంచైవ ద్వాపరం కలిరేవచ। రాజ్ఞో వృత్తాని సర్వాణి రాజాహి యుగముచ్యతే। 30౧॥ కలిః ప్రసుప్తో భవతి స జాగ్రద్ద్వాపరం యుగమ్। కర్మస్వభ్యుద్యతస్త్రేతా విచరంస్తు కృతం యుగమ్॥ 30౨॥

కృతత్రేతాద్వాపరకలియుగంబులనునవి రాజచేష్టితవిశేషంబులె. కావున రాజుంబట్టియె యుగవ్యవహారము సేయంబడును. అజ్ఞానాలస్యాదులచే రాజు నిరుద్యోగుండయినచోఁ గలియుగము. తెలిసియును పనుపంజాలనిచో ద్వాపరంబు. కార్యోద్యోగంబు సేయుచోఁ ద్రేత. లెస్సగాఁ గార్యంబుల నాగించుచోఁ గృతయుగమని యభిప్రాయంబు.

కాఁబట్టి యుగభేదంబున ధర్మవ్యవస్థ భిన్నంబగునని చెప్పు వచనంబులన్నియు నప్పుడప్పుడుగలుగు రాజ్యస్థితులం గలుగు వ్యత్యాసంబులం బట్టి తత్కాలానుకూలంబులె యని తెలిసి [illegible] పదలు గలిగించు

రాజ్యకాల [illegible] నియమములు పద్మహస్త వారలు చేసిన
కలి [illegible] వర్తమాన కాలమువరకు యుగంబులు
గాంచిన [illegible] ంచునది.

ఇది శ్రీ పరవస్తు వేంకట రంగాచార్యులయ్య

వారలుంగారిచేఁ రచియింపంబడిన

కాలసంగ్రహము.

VIZAGAPATAM
Printed by A. C. Srinivasacharier.
Aisha Press. 1874.

10233